క్లుప్తంగా

అన్నదానానికి బియ్యం వితరణ

రామకుప్పం: స్థానిక శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి దేవాలయంలో సోమవారోత్సవాల్లో భాగంగా నిత్యాన్నదానానికి కుప్పం రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్ 40 బస్తాల సోనామసూరి బియ్యాన్ని వితరణ చేశారు. ఆదివారం ఆలయ ఆవరణలో నిర్వాహకులు చంద్రారెడ్డి, పీవీ సీతాపతిలకు స్థానిక వైఎస్సార్‌సీపీ నేతల ద్వారా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సెంథిల్ కుటుంబ సభ్యుల పేరిట ప్రత్యేక పూజలు జరిపించారు.

నిండిన కంభంవారిపల్లె ప్రాజెక్టు



నీటితో కళకళలాడుతున్న ప్రాజెక్టు

సదుం: మండలంలోని పచ్చార్ల వద్ద గార్గేయ నదిపై కంభంవారిపల్లె, చింతపర్తివారిపల్లె పంచాయతీల పరిధిలో నూతనంగా మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. పనులు దాదాపుగా పూర్తికావచ్చాయి. ప్రస్తుతం మండలంలో పది రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో వర్షపు నీరు వచ్చి ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండింది. దీంతో సమీప గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

పంట పొలాలపై ఏనుగుల దాడి



దెబ్బతిన్న వరి పంట

సదుం: మండలంలోని ఉప్పరపల్లెలో ఏనుగులు శనివారం రాత్రి పంటలను ధ్వంసం చేసినట్లు రైతులు తెలిపారు. గుంపు నుంచి విడిపోయిన మూడు ఏనుగులు బాలకృష్ణ, ఈశ్వరయ్య, రెడ్డెమ్మ, మోహన్‌కు చెందిన వరి, చెరుకు తోటలతో పాటు మరో పది మంది రైతులకు చెందిన పంటలను నాశనం చేసినట్లు చెప్పారు. గ్రామ సమీపానికి ఏనుగులు రావడంతో తీవ్ర ఆందోళన చెందామని, ఏనుగుల బారి నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరారు.

ఘనంగా ఇస్తమా



ఇస్తమాకు హాజరైన జనం

రామకుప్పం: స్థానిక షాదీమహల్ ఆవరణలో ఆదివారం ఇస్తమా జరిగింది. ముస్లింలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఇస్లాంలో ముస్లింలు ఆచరించాల్సిన మంచి పనులు, పద్ధతుల గురించి మత గురువులు వివరించారు. ఖురాన్ ఆవశ్యకత గురించి మత పెద్దలు తెలుగులో కూడా ఉపన్యాసం ఇచ్చారు. నిర్వాహకులు భోజన సదుపాయం కల్పించారు. ముస్లిం పెద్దలతో పాటు హిందువులు, మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా గణేష్ నిమజ్జనం



జలధికి వెళుతున్న గణనాథుడు

పుంగనూరు: పట్టణంలోని తూర్పుమొగశాలలో ఏర్పాటు చేసిన వినాయకుడిని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. యువకులు రంగులు చల్లుకుంటూ మేళతాళాలతో గణేష్ విగ్రహాన్ని ఊరేగింపుగా తరలించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ నేత ప్రభు తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత పుస్తకాల పంపిణీ



భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

పలమనేరు: స్థానిక ప్రబోధ సేవాసమితి నిర్వాహకులు మండలంలోని పెంగరగుంట, కోతిగుట్ట గ్రామాల్లో భగవద్గీత పుస్తకాలను ఆసక్తి గల వారికి ఆదివారం పంపిణీ చేశారు. శ్రీకృష్ణుడు, గీత సారాంశాన్ని ప్రజలకు విపులంగా వివరించారు. సేవాసమితి నిర్వాహకులు భాస్కర్, బాలాజీ, ధనుంజయ, జ్యోతి, రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ' సంకల్పం

- వాడవాడలా స్వచ్ఛతాహి సేవ
- పరిసరాలను శుభ్రం చేసిన అధికారులు, విద్యార్థులు

పుంగనూరు: పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సీనియర్ సివిల్‌జడ్జి వాసుదేవరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డితో కలిసి కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. న్యాయమూర్తి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుకావడం, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు వీలుంటుందని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గల్లాశివశంకర్‌నాయుడు, వెంకట్రామయ్యశెట్టి, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

పలమనేరులో పారిశుధ్య కార్యక్రమాలు

పలమనేరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్‌సాథ్ నినాదంతో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు శ్రమదానం చేశారు. అలాగే మండలంలోని జరావారిపల్లి పంచాయతీ దొడ్డిపల్లి పాఠశాల విద్యార్థులు పరిసరాలను శుభ్రం చేశారు. స్థానిక బీజేపీ నాయకులు గొబ్బిళ్ల కోటూరులో పిచ్చిమొక్కలు తొలగించారు. ఆయా కార్యక్రమాల్లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశులు, వైస్ ప్రిన్సిపల్ విజుశేఖరం పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే పరిసరాల శుభ్రత

కుప్పం: ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దాసేగానూరులో స్వచ్ఛతహి సేవాపై అవగాహన కల్పించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే అంటురోగాలు ప్రబలవని అన్నారు. అనంతరం సిబ్బందితో కలిసి పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించారు. అలాగే పట్టణంలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణాల్లో పారిశుధ్య పనులు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియల్ సివిల్ జడ్జి భారతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి హారీపాషేక్ పాల్గొన్నారు.



సోమల: పొదలగుంటపల్లెలో పారిశుధ్య పనులు

గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

రొంపిచెర్ల: మహ్మతాగాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రొంపిచెర్ల సర్పంచ్ ఇబ్రహీంఖాన్ అన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. అవగాహన ర్యాలీ చేపట్టారు.

గ్రామాల్లో శ్రమదానం

సదుం: మండలంలోని పలు గ్రామాల్లో శ్రమదానం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలని కోరారు. ఎంపీడీఓ వరప్రసాద్, సర్పంచ్ ఉషారాణి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారుద్దాం

చౌడేపల్లె: ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్పు తీసుకురావడమే సత్సంగ్ ఫౌండేషన్ ధ్యేయమని ఫౌండేషన్ డైరెక్టర్ తేజిందర్ వలయ్ అన్నారు. ఆదివారం సర్పంచ్ జయసుధమ్మతో కలిసి పంచాయతీ పరిధిలోని కొండామర్రి, కోటూరు, నాగిరెడ్డిపల్లె, పాలెంపల్లె తదితర గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్ సిబ్బంది కలిసి పిచ్చిమొక్కలను తొలగించారు.



రొంపిచెర్లలో..

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

సోమల: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమైన జీవనం సాధ్యమని ఎంపీపీ ఈశ్వరయ్య అన్నారు. కందూరు పంచాయతీలోని పీహెచ్‌సీ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

శాంతిపురం: శ్రీపరమహంస యోగానంద విద్యార్థులు, ఉపాధ్యాయులు కూతేగౌనిపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంతో పాటు గ్రామంలో పారిశుధ్య పనులు చేశారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సొన్నేగానిపల్లి గ్రామ సచివాలయం వద్ద పిచ్చి మొక్కలను తొలగించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రిన్సిపల్ ఆజాద్ హుసేన్ తెలిపారు.

పెద్దపంజాణి: మండలంలోని కోగిలేరు గ్రామంలో సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు, గ్రామస్తులు శ్రమదానం చేశారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ఎంపీయూపీ పాఠశాల, రైతు భరోసా కేంద్రం పరిసరాలను శుభ్రం చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ రమేష్ బాబు, ఎంపీటీసీ సభ్యుడు పరందామ, పీఎస్ మహేశ్వర్, సచివాలయ కన్వీనర్ శివశంకర్ రెడ్డి, పార్టీ నాయకులు గౌతమ్ రెడ్డి, సునీల్ రెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.



కుప్పం: చెత్తను శుభ్రం చేస్తున్న ఎమ్మెల్సీ భరత్



శాంతిపురం: కూతేగౌనిపల్లిలో విద్యార్థులు, ఉపాధ్యాయుల ర్యాలీ

పులిచెర్ల(కల్లూరు): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందని బాధ్యత అని కల్లూరు పంచాయతీ ఈఓ యుగంధర్ అన్నారు. పంచాయతీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

రామకుప్పం: స్థానిక శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయ పరిసరాల్లో సర్పంచ్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు యూనిఫాం పంపిణీ చేశారు. వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు అందజేశారు. వైఎస్సార్‌సీపీ నేత చంద్రారెడ్డి, ఈఓఆర్డీ రాధాకృష్ణ, ఏపీఎం లావణ్య పాల్గొన్నారు.



పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద శ్రమదానం



కల్లూరులో..



పుంగనూరు: ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయమూర్తి వాసుదేవరావు



చౌడేపల్లె: కోటూరులో..



సదుం: అమ్మగారిపల్లెలో..



రామకుప్పంలో..



కుప్పం: ర్యాలీలో పాల్గొన్న జడ్జిలు



పెద్దపంజాణి: కోగిలేరులో..

వధూవరులకు మంత్రి పెద్దిరెడ్డి ఆశీర్వాదం



వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పలమనేరు: పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు క్రిష్ణమూర్తి రెడ్డి కుమారి వివాహం సందర్భంగా నూతన వధూవరులు మనీష్‌రెడ్డి, స్పందనలను ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ వాసుతో కలిసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం ఆశీర్వదించారు. వారి వెంట ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, బైరెడ్డిపల్లి క్రిష్ణమూర్తి, చెంగారెడ్డి, మండీసుధా, మొగసాల రెడ్డెప్ప, పలువురు కౌన్సిలర్లు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పం: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆరుగురికి మంజూరైన రూ.4.3 లక్షల చెక్కులను ఎమ్మెల్సీ భరత్ ఆదివారం తన కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కుప్పం మండలం నూలుకుంట గ్రా మానికి చెందిన సలీంకు రూ. లక్ష, కుప్పం పట్టణం సోమశేఖర్‌కు రూ.1.60 లక్షలు, గుడుపల్లె మండలం గుడిచెంబగిరి గ్రామానికి చెందిన వెంకటమ్మకు రూ. 70 వేలు, రామకుప్పం మండలం విజలాపురానికి చెందిన నసీమాకు రూ. 42 వేలు, మిట్టపల్లికి చెందిన బా లాజీకి రూ.40 వేలు, రామకుప్పానికి చెందిన పుష్పరాణికి రూ. 22 వేల చొప్పున చెక్కులు అందజేశారు.

బీజేపీ జిల్లా కార్యదర్శిగా ప్రభాకర్

పలమనేరు: బీజేపీ జిల్లా కార్యదర్శిగా నియమితులైన పలమనేరుకు చెందిన ప్రభాకర్‌ను ఆ పార్టీ నాయకులు ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీజేపీని బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. నాయకులు నక్కా రామచంద్ర, నరసింహులు, మనోహర్ గుప్తా పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ జన్మదినం



కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు

కుప్పం: చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డప్ప జన్మదినాన్ని ఆదివారం కుప్పంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ప్రాంగణంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుధీర్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారి సంస్థకు విగ్రహాలు విరాళం



శివలింగాలను విరాళంగా ఇస్తున్న సరస్వతి

పుంగనూరు: పట్టణంలోని బ్రహ్మకుమారి సంస్థకు ఆదివారం రెండు శివలింగాలను వి శ్రాంత హెచ్‌ఎం, వైఎస్సార్‌సీపీ నాయకురాలు సరస్వతి విరాళంగా ఇచ్చారు. దివంగత ఎంఈఓ రెడ్డెప్ప జ్ఞాప కార్థం సుమారు రూ.1.20 లక్షలు విలువ చేసే విగ్రహాలు, తదితర వస్తువులను అందజేశారు.

జోరుగా పింఛన్ల పంపిణీ



సదుం: మొరవపల్లెలో పింఛన్లు పంపిణీ

పుంగనూరు: పట్టణంలో ఆదివారం వేకువజాము నుంచే పింఛన్లను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, చైర్మన్ అలీమ్‌బాషా ఆధ్వర్యంలో వలంటీర్లు పింఛన్లు అందజేశారు. అలాగే మండలంలోని మంగళం గ్రామంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ నారాయణ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది.

సదుం: మండలంలోని 18 పంచాయతీల్లో పింఛన్ల పంపిణీ జోరుగా సాగినట్లు ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. ఉదయాన్నే పింఛన్లు అందడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

సోమల: మండల కేంద్రంలోని కొత్తపేట వీధి, బజారు వీధి, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వరరావు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు.



సోమల బజారు వీధిలో..

ఎమ్మెల్యే నివాళి

పలమనేరు: మండలంలోని కొలమాసనపల్లి పంచాయతీ మాదిగబండకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు మనోజ్‌రెడ్డి తండ్రి దేవేంద్రరెడ్డి(70) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఎమ్మె ల్యే వెంకటేగౌడ ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూ తి తెలిపారు. నాయకులు విశ్వనాథరెడ్డి, రత్నారెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్ర, చెంగారెడ్డి ఉన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ